# ఆర్విడో లారెల్ స్ప్రింగ్స్
# వెంచర్ లో అలజడి..!






**షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన వెంచర్ యజమాని**

**ఎన్నికల్లో ఓడిపోతే మా వ్యాపారులపై బల ప్రయోగమా..?**

**చటాన్ పల్లి కాంగ్రెస్ నాయకుడు రాజుగౌడ్ తదితరుల బ్లాక్ మెయిలింగ్**

**వెంచర్ యజమాని మిట్టపల్లి యాదగిరి తీవ్ర ఆరోపణలు**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఫిర్యాదు చేస్తా .. న్యాయం కోసం అడుగుతా..!**

**ఇవేం బెదిరింపులు.. ఇవేం రాజకీయాలు.. ఇదెక్కడి దుర్మార్గాలు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపల్ ఎన్నికల వేడి ఇంకా "రాజు"కుంటుంది. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్ పల్లి పరిధిలో గల ఆర్విడో లారెల్ స్ప్రింగ్స్ వెంచర్ లో కొందరు దౌర్జన్యంగా వెంచర్ కాంపౌండ్ వాల్ ను ధ్వంసం చేసి భూమిని కబ్జా చేసి బోర్డు పాతారు. సదరు వెంచర్ లో అన్ని స్థలాలను విక్రయించి దాదాపు నాలుగైదు వేలు గడుస్తున్నప్పటికీ ఇప్పుడు కొత్తగా వచ్చి వెంచర్ లో స్థలం మాదేనని కుట్రపూరితంగా తన వెంచర్ కాంపౌండ్ వాల్ ను దోషం చేయడం దీని వెనుక రాజకీయాలు చోటుచేసుకున్నాయని వెంచర్ యజమాని మెట్టపల్లి యాదగిరి పేర్కొనడం, పోలీసులకు ఫిర్యాదు చేయడం లాంటి సంఘటన సంచలనమైంది.

### ఇక వివాదంలోకి వెళితే..

చటాన్ పల్లి పరిధిలోని "ఆర్విడో" లారెల్ స్ప్రింగ్స్ వెంచర్ 2020 సంవత్సరంలో మిట్టపల్లి యాదగిరి తదితర భాగస్వాములు కలిసి దాదాపు 28 ఎకరాల్లో వెంచర్ చేశారు. హెచ్ఎండిఏ, రేరా ప్రభుత్వ అనుమతులు నిబంధనల ప్రకారం తీసుకొని దాదాపు నాలుగేళ్ల క్రితమే వెంచర్ లో ఇండ్ల స్థలాల అమ్మకాలు పూర్తి చేశారు.సర్వే నంబర్ 529పి, 530పి,534పి, 554పి,556పి, 557పి,558పిలో ఎల్ పి నెంబర్ 000052/ఎల్ఓ/2020 ప్రకారం హెచ్ఎండిఏ, రేరా అనుమతులతో నిబంధనల ప్రకారం వెంచర్ ఏర్పాటు చేశారు. అయితే వెంచర్ అయిపోయిన నాలుగైదు ఏళ్ల తర్వాత ఇప్పుడు కాంపౌండ్ వాల్ కూల్చడం వెనుక బ్లాక్మెయిలింగ్ చేస్తున్నారని వెంచర్ నిర్వాహకుడు మిట్టపల్లి యాదగిరి పోలీసులకు మీడియాకు ఫిర్యాదు చేస్తున్నారు.

## వెంచర్ కాంపౌండ్ వాల్ "ధ్వంసం"

### ఎన్నికలకు వ్యాపారస్తులకు ఏం సంబంధం..?

ఆర్విడో లారెల్ స్ప్రింగ్స్ వెంచర్ నిర్వాకుడు మేట్టపల్లి యాదగిరి మీడియాకు ఫిర్యాదు చేశారు. వెంచర్ ప్రహరీ గోడను ఇన్నేళ్ల తర్వాత కూల్చడం వెనుక వారి దురుద్దేశం స్పష్టంగా ఉందని ఆరోపించారు. చటాన్ పల్లి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఇటీవలే కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తి తనకు మూడు రోజుల క్రితం ఫోన్ చేశాడని వెంచర్ లో లోటుపాటు ఉన్నాయని చెప్పాడని అయితే తాను అవి ఏమిటో వచ్చి తెలుసుకుంటానని తాను వేరే ప్రాంతంలో చాలా దూరంలో ఉన్నానని చెప్పినట్లు వివరించారు. ఏదైనా విషయం ఉంటే మాట్లాడాలి లేదా మా దృష్టికి తీసుకురావాలి అంతేగాని కొంతమందిని తీసుకెళ్లి వెంచర్ లో దాష్టికానికి దిగి వెంచర్ ప్రహరీ గోడను కూలగొట్టడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. వెంచర్ లో తన భూమి ఉన్నట్లు చెబుతున్న బోడోల్ల శివకుమార్ కు సంబంధించిన స్థలం తన వెంచర్ లో ప్రహరీ గోడ వద్ద లేదని కావాలని అనవసరంగా వర్గం వ్యక్తుల కోట్లకు సంబంధించిన విషయంలో ఆ ప్రభావాన్ని తమ వెంచర్ పై చూపుతున్నారని నాకు స్థానిక రాజకీయాలకు ఏం సంబంధం అని తనది ప్రాంతం కాదని ఇక్కడ వ్యాపారం చేసుకుని ఏనాడో ఇండ్ల స్థలాలు చేసి విక్రయించానని పేర్కొన్నారు.

వెంచర్ లో ఆదివారం తన వెంచర్ కాంపౌండ్ వాల్ ను గుడాల భాస్కర్ గౌడ్ ఆదోని పల్లి రాజు గౌడ్ గుడాల శ్రీశైలం బోడోల్ల శివకుమార్ గంగపురి జంగయ్య గంగాపురి యాదయ్య కొండి అశోక్ బోడోల్ల రామకృష్ణ గుడిసె గిరి గంగపురి రమేష్ ఇంకా తదితరులు కలిసి వెంచర్ ప్రహరీ గోడను దగ్గరుండి ధ్వంసం చేయించి అక్రమంగా బోర్డు పాతారని వెంచర్నిర్వాహకుడు యాదగిరి పోలీసులకు తెలిపినట్టు వివరించారు.

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఫిర్యాదు చేస్తా..

రియల్ వ్యాపారస్తులపై రాజకీయ కారణాలను అడ్డం పెట్టుకుని కక్షపూరిత చర్యలకు దిగుతున్న ఆ పార్టీకి చెందిన రాజు గౌడ్ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తానని వెంచర్నిర్వాహకుడు యాదగిరి తెలిపారు. ఇలాంటి వారితో పార్టీ అప్రతిష్టపాలు అవుతుందని అధికారం అడ్డం పెట్టుకుని ఇలా వ్యాపారస్తులపై దరిజనులు తెగిస్తే భరితగిస్తే సరికాదని ఎమ్మెల్యేకు వివరిస్తానని న్యాయం కోరతానని యాదగిరి తెలిపారు.

### బోడోల్ల శివకుమార్ ఏమన్నారంటే..

వెంచర్ వద్ద ప్రహరీ గోడను కూల్చిన అనంతరం అక్కడ మీడియాతో బోడోల్ల శివకుమార్ మాట్లాడుతూ,తన భూమి వెంచర్ లో ఉందని పలు సందర్భాల్లో యాదగిరి తో తన భూమి విషయమై మాట్లాడగా భూమి ఇస్తానని ఒప్పుకున్నాడని ఎన్నో ఏళ్ల సంది తనను వెంచర్ చుట్టూ తిప్పుకుంటున్నాడని శివకుమార్ మీడియా ముందు స్పష్టం చేశారు. పక్కనే చెరువు ఉందని నిబంధనలకు వ్యతిరేకంగా వెంచర్ నిర్మించాలని శివకుమార్ ఈ సందర్భంగా ఆరోపించడం గమనార్హం. తనకు సంబంధించిన ఐదు గుంటల స్థలంలో రెండున్నర గంటలు సెట్ బ్యాక్ అయ్యిందని, మిగతా స్థలం వెంచర్లో పోయిందని న్యాయం కోసం తిరిగి తిరిగి చివరకు విసిగి వేసారి కాంపౌండ్ వాల్ కూల్చి తానే స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు బోడోల్ల శివకుమార్ మీడియాకు తెలిపారు. అదేవిధంగా తన పశు వులను మేపడానికి అక్కడికి వెళ్లాలని తనకు ఈ ఘటనకు సంబంధం లేదని కొన్ని అశోక్ అనే యువకుడు మీడియాకు ప్రకటన విడుదల చేశాడు.